RNI-TELTEL/2017/72695

10 జూన్ 2023

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :95

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రక్తమోడిన రహదారులు.. వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది మృతి




హైదరాబాద్(శుభ తెలంగాణ):రాష్ట్రంలో రహదారులు రక్తమోడా యి. వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో నలుగురు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం స్టేజీ పినపాక వద్ద దైవ దర్శనానికి బాసర వెళ్లి తిరిగి వస్తున్న కారును లారీ ఢీకొన్న ఘటనలో రెండేళ్ల చిన్నారి సహా ముగ్గురు మృతి చెందారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం జిల్లా కల్లూరు మండలం వాజ్యానాయక్ తండాకు చెందిన ఓ వైద్యుడు.. పిల్లలకు బాసరలో అక్షరాభ్యాసం చేయించేందుకు కుటు-ంబంతో కలిసి వెళ్లారు. కల్లూరులో దంత వైద్యుడిగా పని చేస్తున్న నవీన్..

వివరాలు 2లో..

## కేటీఆర్ సవాల్ ను స్వీకరించిన రేవంత్ రెడ్డి



- కాంగ్రెస్ పదేళ్లు, బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనపై చర్చకు టీపీసీసీ చీఫ్ రెడీ
- కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నట్లు చెప్పిన రేవంత్
- కర్ణాటకలో గెలిచినట్లు తెలంగాణలో అధికారంలోకి వస్తామని ధీమా
- బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ రెడ్డి నిప్పులు

హైదరాబాద్(శుభ తెలంగాణ): 2004 నుండి 2014 వరకు, 2014 నుండి ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధిపై చర్చకు రావాలన్న మంత్రి కేటీఆర్ సవా ల్ ను తాను స్వీకరిస్తున్నానని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. నాటి కాంగ్రెస్

వివరాలు 2లో..

## బీఆర్ఎస్ ఖేల్ ఖతం.. తెలంగాణ రాష్ట్రంలో కాషాయ రాజ్యం వస్తుంది..



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ రాష్ట్రంలో కాషాయ రాజ్యం వస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ బీఆర్ఎస్ ఖేల్ ఖతం అయిందని ఆయన

వివరాలు 2లో..

## ఈ నెల 12 నుంచి స్కూల్స్ రీ ఓపెన్



- తెలంగాణలో స్కూల్స్ రీఓపెనింగ్‌పై విద్యాశాఖ ఏం చెప్పిందంటే..!
- 12వ తేదీ నుండి స్కూల్స్ తిరిగి ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- విద్యార్థులు పాఠశాలలకు హాజరు కావాలని సూచన
- పాఠశాలలకు సెలవులు పొడిగిస్తారనే వార్తలపై విద్యా శాఖ క్లారిటీ

వివరాలు 2లో..

## మా ఇంటికి ఎవరూ రాలేదు

### రెజ్లర్ తో సీన్ రీక్రియేషన్‌పై బ్రిజ్ భూషణ్



- లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్
- శుక్రవారం మధ్యాహ్నం సీన్ రీక్రియేట్ చేసినట్లు వార్తలు
- ఒక మహిళా రెజ్లర్ ను ఆయన ఇంటికి తీసుకు వెళ్లినట్లు ప్రచారం
- తన ఇంటి సీన్ రీక్రియేషన్ పైవిధంగా స్పందించిన బ్రిజ్

వివరాలు 2లో..

## త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** భారతదేశ చరిత్రలోనే భూమి కోల్పోయిన గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు రెండోసారి స్పెషల్ ప్యాకేజీ ఇవ్వడం ఇదే మొదటిసారి అని మంత్రి హరీష్ రావు అన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే సతీష్ కుమార్

వివరాలు 2లో..

## అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఈడీ దాడులు

- ప్రశ్నా పత్రం లీకేజీ ఆరోపణలపై పలు ప్రాంతాల్లో ఈడీ సోదాలు
- కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందన్న సీఎం గెహ్లాట్
- అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి పని చేయవద్దని దర్యాప్తు సంస్థలకు హితవు

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఈడీ దాడులు చేపడు తోందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల ను దుర్వినియోగం చేస్తోంద న్నారు. సికార్ జిల్లాలో శుక్రవారం జరిగిన ఓ

## మాగుంట రాఘవకు షాక్.. బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు



- ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలక నిందితుడిగా ఉన్న రాఘవ
- రాఘవకు హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ ను రద్దు చేసిన సుప్రీంకోర్టు
- ఈ నెల 12న సరెండర్ కావాలని రాఘవకు ఆదేశం

వివరాలు 2లో..



# ధరణి లేకపోతే ఎన్నో హత్యలు జరిగేవి

### దివ్యాంగులకు సీఎం కేసీఆర్ శుభవార్త..రూ.1000 పింఛన్ పెంపు

### మంచిర్యాల్ జిల్లా కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మంచిర్యాల్ జిల్లా కలెక్టరేట్ భవన సముదాయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ధరణి పోర్టల్ వల్ల ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ధరణి లేకపోతే భూ వివాదాలతో హత్యలు జరిగేవని, ధరణి పోర్టల్ తీసుకురావడం వల్ల గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని వివరించారు. ధరణి రాకతో దళారులకు పనిలేకుండా పోయిందని అన్నారు. ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో విసిరేయాలంటున్న వారినే కట్టగట్టి బంగాళాఖాతంలో వేయాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. గతంలో రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లోనూ గొడవలు పడేవాళ్లని, ధరణితో భూసమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం అభివృద్ధి చెందాలని, రైతాంగం బాధలు పోవాలనే ధరణి పోర్టల్ తీసుకురావడం జరిగిందని కేసీఆర్ స్పష్టం చేశారు. "ఇవాళ తెలంగాణలో భూముల ధరలు ఎలా ఉన్నాయి? మారుమూల ప్రాంతాల్లోనూ ఎకరా రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలకు తక్కువలేదు. రోడ్డు పక్కన భూములు అయితే ఎకరా రూ.50 లక్షలు పలుకుతోంది. హైవే పక్కన భూములు అయితే రూ.1 కోటి–రూ.2 కోట్ల ధర ఉంది. ఇలాంటి వేళ ధరణి పోర్టల్ లేకుంటే ఎన్ని కొట్లాటలు జరిగేవి? ఎన్ని తలకాయలు పగిలేవి? ఎన్ని గట్టు పంచాయితీలు జరిగేవి? ఉన్న భూమిని ఇంకొకరి పేరు మీద రాయడం, మంచిగా చేయమంటే లంచాలు అడగడం... ధరణి రాకతో ఇవన్నీ తప్పాయి. కానీ, ధరణి ఎత్తేయాలంటున్నారు. ధరణి పోతే మళ్లీ దళారుల రాజ్యం, పైరవీకారుల రాజ్యం, డబ్బులు గుంజేవారి రాజ్యం వస్తుంది. రైతులు ఇక పొలాలు, వ్యవసాయం చుట్టూ కాకుండా న్యాయవాదులు చుట్టూ, కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ధరణి లేకపోతే ఇలాంటి పరిస్థితే వస్తుంది. అందుకే ధరణిని బంగాళాఖాతంలో వేయాలంటున్నవారిని ప్రజలే బంగాళాఖాతంలో కలిపేయాలి" అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. : మంచిర్యాల బహిరంగ సభ వేదికగా ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు శుభవార్త చెప్పారు. దివ్యాంగుల పింఛన్‌ను రూ.1000 పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇకపై వచ్చే

వివరాలు 2లో..

## సమాధానం చెప్పే రోజు వస్తుంది..

### పువ్వాడ పై బగ్గుమన్న పొంగులేటి..



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రోజు రోజుకు రాజకీయం వేడెక్కుతుంది. ఖమ్మంలో ఎస్.ఆర్ కాన్ వెన్షన్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై మాజీ ఎంపి పొంగులేటి

వివరాలు 2లో..

# ధరణి లేకపోతే ఎన్నో హత్యలు జరిగేవి

- మొదటి పేజి తరువాయి

నెల నుంచి దివ్యాంగులకు రూ.4116 పింఛన్ ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. కాగా ప్రస్తుతం దివ్యాంగులకు రూ.3,116 పింఛన్ వస్తోంది. దీంతో సభకు వచ్చిన ప్రజలు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు.

కొత్త జిల్లాల్లో చక్కటి కలెక్టరేట్లు నిర్మించుకుంటున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కోసం గతంలో జిల్లా వాసులు ఎన్నో ధర్నాలు చేశారన్న ముఖ్యమంత్రి%ొా% జిల్లా కేంద్రాల్లో పని కోసం దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందన్నారు. ఉద్యమ సమయంలో ఏం జరగాలని కోరుకున్నామో అవి క్రమంగా సాధించుకుంటున్నామన్నారు. తాగు, సాగు నీటి సరఫరాలో ఇవాళ తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్న ముఖ్యమంత్రి%ొా% ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం మనదేనని పేర్కొన్నారు. విద్యుత్ తలసరి వినియోగంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని సీఎం తెలిపారు. అలాగే వరి సాగులో పంజాబ్‌ను కూడా మించిపోయామన్న ఆయన.. యాసంగిలో దేశం మొత్తం కలిపి 94 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందన్నారు. యాసంగిలో తెలంగాణలోనే 56 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశామని తెలిపారు. ఇప్పటికీ భారత్ వంట నూనెను ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని వెల్లడించారు. వంట నూనె దిగుమతి తగ్గించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించామని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు.

# త్వరలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

పాల్గొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న 5 తండాలకు చెందిన 185 మంది ఎస్టీలకు 8 లక్షల చొప్పున స్పెషల్ ప్యాకేజీతో పాటు ఇంటి స్థలం ఇస్తున్నామని మంత్రి చెప్పారు. తెలంగాణలో సంక్షేమంలో స్వర్ణ యుగని, రాష్ట్రం ఏర్పడిన నుండి ఇప్పటివరకు 5 లక్షల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలపై ఖర్చు చేశామన్నారు. ఆసరా పెన్షన్లతో వృద్ధుల ఆత్మగౌరవాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ నిలబెట్టారన్నారు. మహాభారతంలోని కౌరవుల్లాగా కాంగ్రెస్, బీజేపీ వాళ్లు కుట్రలు చేసి గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డుకున్నా పూర్తి చేశామని మంత్రి పేర్కొన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుతో హుస్నాబాద్‌లో కరువు అనే పదం ఉండదు, ఇక హుస్నాబాద్‌లో కరువుకు సెలవు అని ఆయన వెల్లడించారు. అతి త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా గౌరవెల్లి ప్రాజెక్టు ప్రారంభింపజేసి, వానాకాలంలోనే గోదావరి జలాలు తీసుకొచ్చి ఇక్కడి రైతుల కాళ్లు కడుగుతామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. గంగి గోవులాగా పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే సతీష్ కుమార్ అని మంత్రి కొనియాడారు. సద్ది తిన్న రేవు మరువద్దు మరోసారి బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌ను ప్రజలు ఆశీర్వదించాలన్నారు.

# బీఆర్ఎస్ ఖేల్ ఖతం.. తెలంగాణ రాష్ట్రంలో కాషాయ రాజ్యం వస్తుంది..

- మొదటి పేజి తరువాయి

అన్నారు. బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్ సన్నాహక సభలో ఆయన మాట్లాడారు. ఖమ్మం బీజేపీ అడ్డా అని.. ఈ నెల 15న ఖమ్మంలో జరిగే బీజేపీ సభతో కేసీఆర్‌కు దడ పుడుతుందని బండి సంజయ్ అన్నారు. అవసరం అయితే మోడీ సభను కొత్తగూడెంలో పెడతామన్నారు. దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు ఎక్కడా బలమే లేదన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు జాకీ పెట్టినా లేవదని.. సర్వేలు అన్నీ బీజేపీకి మద్దతుగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్‌ను లేపడానికి బీఆర్ఎస్ నేత కేసీఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కొంతమంది పోలీసు అధికారులకు మాత్రమే బీజేపీ వ్యతిరేకమని.. బీజేపీ కార్యకర్తల్లో భయపడే వాళ్లు లేరన్నారు. సాయి గణేష్ త్యాగాన్ని విడిచి పెట్టమన్నారు. తెలంగాణలో మోడీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. బీఆర్ఎస్ భయపడేది ఒక్క బీజేపీకి మాత్రమేనన్నారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలు జిల్లాలో ప్రజలు సహించలేకపోతున్నారన్నారు. రాముల వారిని కేసీఆర్ అవమానిస్తున్నారన్న బండి సంజయ్.. రాముల వారి కళ్యాణానికి రావడానికి కేసీఆర్‌కు సమయం లేదంటూ మండిపడ్డారు. కర సేవకుల త్యాగాలను మోడీ ప్రభుత్వం గుర్తించిందన్నారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. బీజేపీ సింగిల్‌గా అధికారంలోకి వస్తోందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# కేటీఆర్ సవాల్ ను స్వీకరించిన రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

పదేళ్లు, ఇప్పటి బీఆర్ఎస్ దాదాపు తొమ్మిదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, అధికార పార్టీ నుండి కేటీఆర్, హరీశ్ రావులు సిద్ధమా? అని ప్రతి సవాల్ విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని తాను ప్రజలను కోరుతున్నానని రేవంత్ చెప్పారు. అత్యంత కీలకమైన ఐదు అంశాలతో ప్రజల వద్దకు వెళ్తామని, కీలక నేతలు అందుబాటులో ఉండే అవకాశాన్ని బట్టి బహిరంగ సభలు ఉంటాయని చెప్పారు. కర్ణాటకలో గెలిచినట్లుగా తెలంగాణలోను కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నారు. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో కేసీఆర్ ను గద్దె దించాలంటే యూత్ కాంగ్రెస్ క్రియాశీలకంగా పని చేయాల్సి ఉంటుందన్నారు. గడీల పాలనను పునరుద్ధరించేందుకు కేసీఆర్ ధరణి పోర్టల్ ను తీసుకు వచ్చారని ఆరోపించారు. కొద్దిమంది భూస్వాముల కోసమే ధరణిని తీసుకు వచ్చారని, అధికారంలోకి వచ్చాక దీనిని తాము కచ్చితంగా రద్దు చేస్తామన్నారు. వేల ఎకరాల భూమిని బినామీలకు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. అధికారుల వద్ద ఉండాల్సిన సమాచారం దళారుల చేతుల్లోకి వెళ్లిందన్నారు. ధరణి రాకముందుకు కూడా రైతు బంధు వచ్చిందని గుర్తు చేశారు. పార్టీ కోసం, ప్రజల కోసం పోరాడే వారికి భవిష్యత్తు ఉంటుందని రేవంత్ చెప్పారు. బీజేపీ దృష్టిలో డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ ఇంజిన్ అంటే అదానీ, ప్రధాని అని ఎద్దేవా చేశారు. దేశాన్ని దోచుకోవడమే డబుల్ ఇంజిన్ సర్కారా అని నిలదీశారు. వన్ నేషన్, వన్ పార్టీ అనేది బీజేపీ రహస్య అజెండా అని ఆరోపించారు. బీజేపీ కుట్రను ఛేదించి రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

# రక్తమోడిన రహదారులు.. వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

తన కుమారుడు కార్తికేయకు అక్షరాభ్యాసం చేయించారు. బాసరలో భార్య అంజలి, కుమార్తె శ్రీవల్లితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. వీరితో పాటు- నవీన్ మామ రాంబాబు, మరో ఐదుగురు కలిసి మొత్తం 10 మంది బాసర వెళ్లారు. కల్లూరు నుంచి కారులో ఖమ్మం వెళ్లిన వీరంతా బంధువుల ఇంట్లో కారు వదిలి రైలులో బాసర వెళ్లారు.

ఈ నెల 7న వెళ్లిన ఆ కుటుంబం 8న అర్ధరాత్రి ఖమ్మంలో రైలు దిగారు. అక్కడి నుంచి బంధువు ఇంటికి వెళ్లి అక్కడే బస చేశారు. తెల్లవారిన తర్వాత బంధువుల ఇంట్లో కాసేపు సరదాగా గడిపి.. మధ్యాహ్నం 12 గంటల సమయంలో తమ కారులో బయలుదేరారు. పది మందిలో వైద్యుడు నవీన్, మరో వ్యక్తి బస్సులో బయలుదేరగా మిగతా వాళ్ళంతా కారులో వస్తున్నారు. వైరా దాటగానే మలుపు వద్ద ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న వైద్యుడు నవీన్ మామ రాంబాబు, భార్య అంజలి, కుమార్తె శ్రీవల్లి అక్కడికక్కడే మృతి చెందారు.

ఘటనకు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న తండావాసులకు సమాచారం తెలియడంతో వారంతా ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో ఇరుక్కుని ఉన్న రాంబాబు మృతదేహం, రహదారి పక్కన ఉన్న తల్లీబిడ్డలు అంజలి, శ్రీవల్లి మృతదేహాలు చూసి కన్నీటి పర్యంతమయ్యారు. బస్సులో వస్తున్న వైద్యుడు నవీన్ విషయం తెలుసుకుని ఘటనా స్థలానికి వచ్చాడు. విగతజీవులుగా పడి ఉన్న భార్య, కుమార్తె, మామ, గాయాలతో ఉన్న కుమారుడిని చూసి గుండెలవిసేలా రోదించాడు. వైరా ఏసీపీ రెహమాన్, సీఐ సురేశ్‌లు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో వేర్వేరు ప్రమాదాల్లో మొత్తం ఐదుగురు దుర్మరణం చెందారు. చావులోనూ బంధాన్ని వీడలేదు ఓ జంట. మహబూబాబాద్ జిల్లా మరిపెడ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతి చెందారు. ద్విచక్ర వాహనం-లారీ ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. మరిపెడ మండల కేంద్రానికి చెందిన అంజలికి, భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన నారాయణతో ఈ ఏడాది ఫిబ్రవరిలో వివాహం జరిగింది. హైదరాబాద్‌లో ఉండే వీరు ద్విచక్ర వాహనంపై మరిపెడలోని అత్తారింటికి బయలుదేరారు.

ఈ క్రమంలో తామంచెర్ల శివారు కోరుకొండ తండా వద్ద వీరి ద్విచక్ర వాహనం-లారీ ప్రమాదవశాత్తు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇదే తరహాలో ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం ఔటర్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో అన్నా-చెల్లెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. లారీని వెనక నుంచి ద్విచక్ర వాహనం బలంగా ఢీకొట్టడంతో ఇద్దరూ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. వరంగల్ జిల్లాలో పొలం దుక్కి చేస్తుండగా ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి అజ్మీర కీమా అనే డ్రైవర్ మృతి చెందాడు. చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామ శివారులోని మేఘ్యా తండాకు చెందిన అజ్మీర కీమా ఓ రైతు పొలంలో ట్రాక్టర్‌తో దుక్కి చేస్తున్న సమయంలో ఒక్కసారిగా అదుపు తప్పి ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు.

# అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో ఈడీ దాడులు

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమం లో గెహ్లాట్ మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల రిక్రూట్మెంట్ పరీక్షల్లో ప్రశ్నా పత్రం లీకేజీ ఆరోపణలపై రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో సోమవారం ఈడీ సోదాలు చేపట్టిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈడీతో పాటు ఇతర కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు, దర్యాప్తు సంస్థలు కేంద్రం ఒత్తిడితో పని చేస్తున్నాయన్నారు. దేశంలో రాజ్యాంగానికి కాషాయ పాలకులు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుంటే ఆయా రాష్ట్రాలకు దర్యాప్తు సంస్థలను పంపుతున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ ఒత్తిడికి తలొగ్గి పని చేయవద్దని దర్యాప్తు సంస్థలకు విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఎప్పుడూ కాంగ్రెస్ రహిత భారత్ అని చెబుతుంటుందని, అయితే గెలుపోటములు ఎలా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి బాధ్యత అనీ అన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనేది ప్రజలే నిర్ణయిస్తారన్నారు. రాష్ట్రంలో తాము ప్రారంభించిన పథకాలను కొనసాగించేందుకు మళ్లీ తమను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాగుంట రాఘవకు షాక్.. బెయిల్ రద్దు చేసిన సుప్రీంకోర్టు

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కీలక నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవరెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురయిం ది. ఆయనకు ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ ను రద్దు చేసింది. ఈ నెల 12న సరెండర్ కావాలని ఆదేశించిం ది. తన అమ్మమ్మకు ఆరోగ్యం బాగోలేదని, ఐసీయూలో చికిత్స పొందుతున్నారని, ఆమెను చూసుకోవడానికి ఎవరూ లేరని, అందువల్ల ఆమెను చూసుకోవడం కోసం తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో రాఘవ పిటిషన్ వేశారు. ఆయన విన్నపం పట్ల సానుకూలంగా స్పందించిన హైకోర్టు రెండు వారాల పాటు మధ్యంతర బెయిల్ ను మంజూరు చేసింది. అయితే, హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఈడీ ఆశ్రయించింది. బెయిల్ కోసం రాఘవ చూపించిన కారణాలు సహేతుకమైనవి కాదని పిటిషన్ లో కోరింది.

# మా ఇంటికి ఎవరూ రాలేదు

లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సింగ్ ఇంటి వద్ద సీన్ రీక్రియేట్ చేసినట్లుగా వచ్చిన వార్తలపై బీజేపీ ఎంపీ, డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు స్పందించారు. తమ ఇంటికి మహిళా రెజ్లర్లు ఎవ రూ రాలేదని, పోలీసులు ఎలాంటి సీన్ రీక్రియేట్ చేయలేదని పేర్కొన్నారు. అంతకుముందు బ్రిజ్ భూషణ్ ఇంటి వద్ద సీన్ రీక్రియేట్ చేసినట్లుగా వార్తలు వచ్చాయి. తమను లైంగికంగా వేధించారంటూ మహిళా రెజ్లర్లు చేసిన ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన ఇంటికి ఓ మహిళా రెజ్లర్ ను తీసుకు వెళ్లారు పోలీసులు. అక్కడ సీన్ రీక్రియేట్ చేసినట్లుగా వార్తలు వచ్చాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ఢిల్లీలోని బ్రిజ్ భూషణ్ నివాసానికి పోలీసులు మహిళా రెజ్లర్ ను తీసుకు వెళ్లారని, ఆమె వెంట మహిళా కానిస్టేబుల్ ఉన్నారని, దాదాపు అరగంట పాటు పోలీసులు అక్కడే ఉన్నారని వార్తలు వచ్చాయి. ఆ నివాసంలో ఎక్కడెక్కడ వేధింపులకు గురైందో గుర్తుకు తెచ్చుకొని సీన్ ను రీక్రియేట్ చేయాలని పోలీసులు ఆమెను అడిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే సీన్ రీక్రియేషన్ కోసం ఎవరూ తమ ఇంటికి రాలేదని బ్రిజ్ భూషణ్ చెప్పారు.

# ఈ నెల 12 నుంచి స్కూల్స్ రీ ఓపెన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో పాఠశాలల పునఃప్రారంభానికి సమయం దగ్గర పడింది. 2023 జూన్ 12 సోమవారం రోజు నుంచి స్కూళ్లు రీ ఓపెన్ కానున్నాయి. అంటే వేసవి సెలవులకు ఇంకా మూడు రోజుల సమయం మాత్రమే ఉందన్నమాట. దాదాపు రెండు నెలల పాటు విద్యార్థులు సమ్మర్ హాలీడేస్ ను ఎంజాయ్ చేశారు. వేసవి సెలవులు ముగుస్తుండటంతో విద్యార్థులు తమ సొంత పట్టణాలకు చేరుకుంటున్నారు. సెలవులు పొడిగిస్తారనే వార్తల నేపథ్యంలో.. పొడిగింపు లేదని అధికారులు ప్రకటించారు. ఈ నెల 12 నుంచి స్కూల్స్ రీఓపెన్ అవుతాయని.. విద్యార్థులు పాఠశాలలకు హాజరవ్వాలని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు.

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (%జదీూజు%)కి అనుబంధంగా ఉన్న పాఠశాలలు ఇప్పటికే మార్చి, ఏప్రిల్ నెలల్లో 2023-24 విద్యా సంవత్సరాన్ని ప్రారంభించగా.. రాష్ట్ర బోర్డుచే గుర్తింపు పొందిన పాఠశాలలు జూన్ 12 నుండి విద్యా సంవత్సరాన్ని ప్రారంభిస్తాయి. కాగా స్కూళ్లకు 2023 ఏప్రిల్ 25 నుంచి వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇదిలావుండగా.. జూన్ 1 నుండి 9 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట (అడ్మిషన్ డ్రైవ్)ను విద్యాశాఖ నిర్వహించింది. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించి బడి మానేసిన పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలని సూచించారు. బడి మానేసిన పిల్లలు లేదా చదువు మానేసిన విద్యార్థులను కూడా గుర్తించి వారి వయస్సు ప్రకారం తగిన తరగతిలో పాఠశాలల్లో చేర్పించాలని పిల్లలకు తల్లిదండ్రులకు చెప్పారు.

# సమాధానం చెప్పే రోజు వస్తుంది..

- మొదటి పేజి తరువాయి

శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. పువ్వాడ అజయ్ కుమార్ మాటలకు పొంగులేటి సటైర్ వేశారు. నీ అవక్కులకు చవాకులు సమాధానం వస్తోందని అన్నారు. నా చిరునవ్వే పువ్వాడ అజయ్ రాజకీయ సమాధి జరుగుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. నందమూరి విగ్రహానికి పూలమాల వేస్తే పాలతో శుద్ధి చేయిస్తవా? అంటూ మండిపడ్డారు. ఇది నీ సంస్కృతి నా? అని ప్రశ్నించారు. సమాధానం చెప్పే రోజు, ప్రజలు ఇస్తారు తీర్పు వస్తుందన్నారు. వడ్డీతో సహా మనం లాక్కొని తీసుకుని సమయం ఆసన్నం అయ్యిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు నేర్పిన రాజనీతి తో నాకు బలమైన ధైర్యం వచ్చిందని అన్నారు. నేను ఒక్కడిని యుద్ధం చేయలేము.. అందరం కలసి యుద్ధం చేద్దామని తెలిపారు.మనం అందరం యుద్ధం చేశామన్నారు. తండ్రితో సమానమని పార్టీలో చేరితే మనల్నే మోసం చేశారని మండిపడ్డారు. పార్టీ పదవి ఇవ్వక పోయినా తొందర పడలేదని అన్నారు. పదవి వుంటేనే ప్రజలలో వుండాలని అనుకునే వాడిని కాదని స్పష్టం చేశారు. ప్రజల అండ దండలు వుంటే ఎంత పెద్ద దానిని అయిన ఎదుర్కొంటామన్నారు. పదవి లేకపోవడం వల్లనే ఇంత మంది ప్రేమను పొందగలిగామన్నారు. రాష్ట్ర రాజకీయాలను దృష్టిలో పెట్టుకున్నానని, మూడు రోజుల్లోనే పార్టీ మార్పు వుంటుందని స్పష్టం చేశారు. మీరందరూ ఏమి కోరుకుంటున్నారో నాకు తెలుసు అని అన్నారు. ఎక్కువ సమయం తీసుకోనంటూ తెలిపారు. మూడు రోజుల్లోనే పార్టీ మార్పు వుంటుందన్నారు. ఖమ్మం నడిబొడ్డున పార్టీలో చేరుతానని అన్నారు. లక్షలాది మంది సమక్షంలో పార్టీలో జాయిన్ అవుతానన్నారు. కేసీఆర్ పరిపాలన ను బొంద పెడతామన్నారు. మంచి పరిపాలన కోసము ప్రజాస్వామిక పార్టీలో చేరుతామన్నారు. కేసీఆర్ ను గద్దె దించాలంటే మన వంటి మైండ్ వున్న వారిని సమికరించుకోవాలని అన్నారు. అందుకనే నిర్ణయం ఆలస్యం అయ్యిందని, చాలా మందితో చర్చలు జరిగాయని పొంగులేటి స్పష్టం చేశారు.

# కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల



**శుభ తెలంగాణ :**పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బడిబాట కార్యక్రమం చేపట్టారు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన కంగ్టి లో పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికీ తిరుగుతూ అన్ని వసతులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రాథోడ్ వెంకట్ మాట్లాడుతూ మన ఊరు - మన బడి ద్వార పాఠశాలలో వచ్చిన మార్పు ఆహ్లాదకర వాతావరణం గురించి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారనే మంచి విద్యా అందుతుందన్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచేందర్,అనిత, గ్రామ సర్పంచ్ నర్సమ్మ, వార్డ్ మెంబర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఆర్టీసీ సేవలు



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**ఆర్టీసీ లాభాల బాట పట్టించడానికి అందించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది.ఇప్పటికే పలు సంస్కరణలు కు శ్రీకారం చుట్టింది. ప్రజా రవాణా సంస్థకు పూర్వ వైభవం తేవడం లక్ష్యంగా ప్రయాణికుల సంఖ్యను పెంచుకుంటుంది. ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ఆదాయం పెంచుకునే దిశగా అడుగులు వేస్తుంది. తాజాగా గ్రామాలలో బస్సు అధికారులను( విలేజ్ బస్ ఆఫీసర్లు) నియమించింది.
గ్రామ బస్ అధికారులు ఆర్టీసీ ద్వారా అందించే సేవలను ప్రజలకు విస్తరిస్తారు, సురక్షిత ప్రయాణానికి బస్సులో వెళ్లాలని సూచిస్తారు, వికలాంగులకు విద్యార్థులకు రాయితీ బస్సు పాసులు,ఇతర పథకాలను వివరించడంతో పాటు సంస్థను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గురించి వివరిస్తారు, గ్రామాల నుంచి వినతులను ఫిర్యాదులను స్వీకరించి ఉన్నత అధికారులకు చేరువేస్తారు.అద్దె బస్సులు బుకింగ్ కోసం గతంలో డిపో వరకు వెళ్లాల్సి వచ్చేది ఇకనుంచి వీరిని సంప్రదిస్తే సరిపోతుంది.
విలేజ్ బస్సు ఆఫీసర్ల విధులు ఇలా
- ప్రతి 15 రోజులకు ఒకసారి వారికి కేటాయించిన గ్రామాలలో సర్పంచులు సాధారణ ప్రజలతో కలిసి సమావేశం కావాలి.
- ప్రజలు ప్రైవేట్ వాహనాల్లో కాకుండా ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించేలా చైతన్య పరచాలి.
- గ్రామాలలో రవాణా అవసరాలు, సమస్యల వివరాలు సేకరించాలి వాటిని ఉన్నత అధికారులకు అందించాలి.
- బస్సు రాకపోకలు సమయాలు, కొత్త రూట్లో నూతన సర్వీసులు, సమస్యలు వంటి అంశాలపై సమాచారాన్ని సేకరించి అధికారులకు చేరవేయాలి.
- గ్రామాలలో పెళ్లిలకు, శుభకార్యాలకు, జాతరలకు దృష్టిలో ఉంచుకొని తేదీల వివరాలను సేకరించి వాటి రూపాల్లో ఆదాయం పెంచుకునే అవకాశం ఉంటుందని విషయాలను అధికారులకు చేరవేయాలి.
- ఆర్టీసీ పథకాలు, బస్సు పాసులు, రాయితీలు, అంశాలపై గ్రామస్తులకు వివరించాలి.
- విలేజ్ బస్సు ఆఫీసర్ల సేవలు శుక్రవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. కుషాయిగూడ డిపో సంబంధించి ఈసీఐఎల్ ప్రయాణికుల ప్రాంగణంలో ఈ సేవలను ముఖ్యఅతిథిగా వచ్చిన ఎన్ నరసింహులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఓ యు లాంచనంగా ప్రారంభం చేసినట్లు డిపో మేనేజర్ పి చంద్రకాంత్ తెలిపారు. గ్రామ బస్సు అధికారులుగా నియమించిన వారికి ఐడి కార్డ్ డ్రెస్ బ్యాగులను అందజేశారు , ఈ కార్యక్రమంలో కుషాయిగూడ డిపో అసిస్టెంట్ మేనేజర్ రజిత ఓఎస్ బాల్ రెడ్డి, విలేజ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ మెంబర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన పలు పార్టీల నాయకులు

**పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ పరిధి 18వ వార్డుకు చెందిన పలు పార్టీల నాయకులు పల్పునూరి బల్వంత్ రెడ్డి, చౌదరి సిగ్నేశ్వర్ రెడ్డి, 17వ వార్డుకు చెందిన కాసాని బాలకృష్ణ లు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సమక్షంలో శంభీపూర్ కార్యాలయంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవు





- సంక్షేమ దినోత్సవ సంబురాల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- పేదల సంక్షేమం కోసం కేసిఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేరు
- వృద్దులకు పెద్ద కొడుకుగా,ఒంటరి మహిళకు అన్నగా,ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా ఆసరైతున్నడు
- తెల్లారితే కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదు
- ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో ఇస్తున్న పెన్షన్ 750, ఉత్తర ప్రదేశ్ లో 500 మాత్రమే ఇస్తున్నరు
- గుజరాత్ లో పెన్షన్ల కోసం నెలకు 100 కోట్లు ఖర్చు చేస్తుంటే...కేసిఆర్ తెలంగాణలో 1000 కోట్లు ఖర్చు చేస్తున్నారు

**శుభ తెలంగాణ ::**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లబ్దిదారులతో జరిగిన సంక్షేమ సంబురాల్లో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సంబురాల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రికి డప్పు చప్పుళ్లతో, మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఘన స్వాగతం పలికారు. సమావేశంలో పలువురు వృద్ధులను,మహిళలను సంక్షేమ పథకాల లబ్దిదారులను ఆత్మీయంగా పలకరించారు. బాల్కొండ నియోజకవర్గంలో అందుతున్న సంక్షేమ పథకాలు ఆసరా పెన్షన్లు,కళ్యాణ లక్ష్మి,గొర్రెల పంపిణీ తదితర పథకాల కర పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కళ్యాణ లక్ష్మి లబ్ది దారులకు చెక్కులు పంపిణీ చేశారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**కుల వృత్తులకు నేటి నుంచి కొత్త పథకం ప్రారంభం**
బిసి కుల వృత్తుల కుటుంబాలకు కేసిఆర్ ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కార్యక్రమం నేటితో ప్రారంభం అయ్యింది.అవుసుల,వడ్రంగి,చాకలి,ఆరే కటిక కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున ఐదుగురికి చెక్కులు అందజేశారు. కేసిఆర్ ప్రభుత్వం కుల వృత్తులకు భరోసా కల్పించేందుకు ఆర్థికంగా తోడ్పాటు అందించే కార్యక్రమం నేడు శ్రీకారం చుట్టుకున్నమని మంత్రి వెల్లడించారు. బాల్కొండ నియోజకవర్గంలో ఈ ఏడాది 1000 మందికి, రానున్న రోజుల్లో మిగతా కుల వృత్తుల అర్హులైన లబ్ధిదారులకు 1లక్ష రూపాయల చొప్పున అందజేస్తామని చెప్పారు.
పేదల సంక్షేమం కోసం కేసిఆర్ కంటే గొప్పగా ఎవరూ ఆలోచన చేయలేరని మంత్రి వేముల స్పష్టం చేశారు. వృద్దులకు పెద్ద కొడుకుగా,ఒంటరి మహిళకు అన్నగా,ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా,కేసిఆర్ కిట్ తో అన్ని వర్గాల వారికి ఆసరైతున్నడు అని వివరించారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 62వేల మందికి 910 కోట్ల పెన్షన్లు ఇచ్చామని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 25వేల మందికి 58 లక్షలు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. అప్పుడు కేవలం వృద్దులకు,భర్త చనిపోయిన వారికి, దివ్యంగులకు మాత్రమే 200 రూ.చొప్పున ఇచ్చేవారని కానీ కేసిఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వృద్దులకు,ఒంటరి మహిళ,వితంతు,బీడీ కార్మికులు, కల్లు గీత కార్మికులు,చేనేత కార్మికులు,బోదకాలు,డయాలసిస్ వ్యాధి గ్రస్తులకు నెలకు 2వేలు.. దివ్యాంగులకు 3వేలు పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. మోర్తాడ్ సభలో కేసిఆర్ చేత బీడీ కార్మికులకు పెన్షన్ అనౌన్స్ చేసారని,తాను అప్పటి ఎంపి ప్రస్తుత ఎమ్మెల్సి కవితమ్మ తో కలిసి బీడీ కార్మికుల కోసం పుట్టించిన కార్యక్రమం అని వివరించారు. అట్లాగే కళ్యాణ లక్ష్మి కోసం బాల్కొండ నియోజకవర్గంలో 10వేల మందికి 91 కోట్లు ఇచ్చామని తెలిపారు. 5వేల మందికి 12,13వేల చొప్పున కేసిఆర్ కిట్ అందజేశామన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పేదల వైద్య ఖర్చులు నిమిత్తం 8వేల మందికి 38 కోట్లు ఇచ్చామన్నారు. 35 కోట్ల విలువైన గొర్రెల యూనిట్ల ను పంపిణీ చేశామని వివరించారు. బాల్కొండ నియోజకవర్గంలో 7 రెసిడెన్షియల్ పాఠశాలల్లో 3,520 మంది పిల్లలు చదువుతున్నారని అందులో ఒక్కో విద్యార్థికి 1లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్య,పౌష్టిక ఆహారం అందిస్తున్నమని తెలిపారు. మిషన్ భగీరథతో ఇంటింటికీ నల్లా నీరు ఇవ్వడం వల్ల ఎండ కాలంలో ఉండే నీటి బిందల గొడవలు నేడు లేవన్నారు.
తెల్లారితే కేసిఆర్ ప్రభుత్వాన్ని విమర్శించే బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో పేదల కోసం చేసేది ఏమీ లేదని విమర్శించారు. వాళ్ల మాయమాటలు నమ్మి మోసపోతే గోస పడతమన్నరు. వాళ్లు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఇక్కడి పథకాలు ఏమీ లేవని వారిని ఎందుకు నమ్మాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో ఇస్తున్న పెన్షన్ 750, ఉత్తర ప్రదేశ్ లో 500 మాత్రమే ఇస్తున్నరుబీహార్ లో 600 ఇస్తున్నారని వివరించారు. గుజరాత్ లో పెన్షన్ల కోసం నెలకు 100 కోట్లు ఖర్చు చేస్తుంటే...కేసిఆర్ తెలంగాణలో 1000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం నేరుగా లబ్దిదారులకు ప్రయోజనం కలుగుతుందనీ, తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరెక్కడా లేవని తేల్చి చెప్పారు. దేవుడి పేరు మీద,దేశం పేరు మీద యువకులను,మహిళల్ని మభ్యపెట్టే పనులకు పూనుకున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మన సాంప్రదాయంలో భాగంగా ఎప్పటినుంచో బొట్టు పెట్టుకుంటున్నం, దేవుడికి కొబ్బరికాయ కొడుతున్నాం, సత్య నారాయణ స్వామి వ్రతం చేసుకుంటున్నామని ఎవరో వచ్చి ఇప్పుడే కొత్తగా చేస్తున్నట్టు చెప్తే నమ్మొద్దని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. బాల్కొండ నియోజకవర్గ మహిళలే తనకు ఎప్పుడూ అండగా నిలుస్తున్నారని మహిళల ఆశీర్వాదం అట్లాగే కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు,సంక్షేమ పథకాల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ






- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో
- 500 ల చెక్కులు పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా , శుభ తెలంగాణ :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా 2023 జూన్ 9 శుక్రవారం రోజున మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గంకు తెలంగాణ ప్రభుత్వంచే మంజూరు అయినా 500 షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వల్లనే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని, పోలీసులు పటిష్టంగా ఉంటేనే శాంతి భద్రతలు పటిష్టంగా ఉంటాయని, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల పాత్ర ప్రధానమని, రాష్ట్రమంతటా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మరియు ఒకప్పుడు ఐటీ రంగం మనదేశంలో బెంగళూరు రాష్ట్రం లో ప్రధానంగా ఉండేదని ఇపుడు అమెరికా తర్వాత ఐటీ రంగం అంటే హైదరాబాద్ గుర్తొస్తుందని,కంటి వెలుగు ద్వారా ప్రపంచంలోనే ఎక్కడా జరిగినటువంటి కార్యక్రమం మన రాష్ట్రంలోనే జరిగిందని, ఇప్పటికే ఎన్నో పార్టీలు రాష్ట్రాన్ని పరిపాలించిన ఏ పార్టీ పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందలేదని, సీఎం కేసీఆర్ ద్వారానే ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామకూర మల్లారెడ్డి కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్ర రెడ్డి,జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యా, జేసీ నర్సింహా రెడ్డి, మేయర్లు వెంకట్ రెడ్డి, కావ్య, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీ లు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు, కో అప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

- ఎస్టియు జిల్లా అధ్యక్షులు సుధాకర చారి

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్ టి యూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర చారీ అన్నారు. ఎస్ టి యు 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక హైస్కూల్లో ఎస్టియు జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకరచారి మాట్లాడుతూ ప్రస్తుత పిఆర్సి గడువు జూన్ లో ముగియనుందని, కొత్త పిఆర్సి ఈ ఏడాది జులై 1 నుంచి అమలు కావాల్సి ఉందన్నారు. దానికోసం నేటికీ కమిటీ ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 33 నెలల ఏరియల్ నేటికీ విడుదల చేయకపోవడం సరికాదన్నారు. గ్రేడ్-2 పండితులు, పీఈటీల పదోన్నతుల న్యాయమైన చిక్కులను తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, ప్రధాన కార్యదర్శి అసోసియేట్ అధ్యక్షుడు యాకయ్య, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, నాయకులు రమేష్, హరికృష్ణ చారి, శ్రీనివాస్, ప్రభాకర్ రావు, వెంకన్న పాల్గొన్నారు.



# పేద రైతులకు లేగ దూడలు పంపిణీ

**తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్**



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :**పేద రైతులకు లేగ దూడలను పంపిణీ చేసినట్లు తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ తెలిపారు. శ్రీశ్రీ సోమేశ్వర గోసంరక్షణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని జీకే తండాలో పది మంది పేద రైతులకు లేగ దూడలను తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు లేగ దూడలు వ్యవసాయంలో ఎంతో ఉపయోగపడతాయని, వ్యవసాయంలో లేగ దూడలను కొనలేని పేద రైతులకు గోశాల ద్వారా ఉచితంగా అందజేయడం జరుగుతుందని సూచించారు. గోవులను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, గోవు పేడ, మూత్రంతో సహజ సిద్ధమైన ఎరువును తయారు చేసుకొని వీటిని పంట,దుక్కిల్లో పోసుకున్నట్లయితే రైతులకు మంచి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో పశుగ్రాసం నీటి కొరత తీవ్రంగా ఉన్నందున గోశాలకు ఉచితంగా పశుగ్రాసం నీరు అందించుటకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి పార్టీ నుంచి కనీసం ఐదు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లను గోరక్షకులకు కేటాయించాలని, తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ కోట నుండి గోరక్షకులకు ఎమ్మెల్సీగా నియమించాలని కోరారు. తెలంగాణ గోశాల రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో బక్రీద్ పండుగ ఉన్నందున పశువులను కాళేబారాలకు తరలించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పశువులను తరలించినట్లు కనపడితే స్థానిక గోశాలకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారికి తగిన ప్రోత్సాహం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల అధ్యక్షుడు అజ్మీర సంతోష్, సర్పంచ్ భానోత్ అచ్చమ్మ సోమ్లా నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

# మంత్రి పేరుకే మచ్చ తెచ్చే విధంగా తొర్రూరు జర్నలిస్టుల తీరు



జర్నలిస్టులకు వడ్డింపు

- మంత్రి మళ్లీ ఈ విషయంపై పునర్ పరిశీలించాలంటున్న వర్కింగ్ జర్నలిస్టులు
- మంత్రి ఎర్రబెల్లి వర్కింగ్ జర్నలిస్టుల కోసం ఏ విధంగా స్పందిస్తాడో వేచి చూడాల్సిందే?

- దేవుడు వరమిస్తే పూజారి కరుణించని చందంగా తొర్రూర్ జర్నలిజం
- డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒకే సామాజిక వర్గానికి చెందిన

**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ** :స్థానిక పట్టణ కేంద్రంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలనే దృఢ సంకల్పంతో మంత్రి ఉన్న కూడా మంత్రి పేరుకే మచ్చ తెచ్చే విధంగా కొంతమంది స్వార్థ జర్నలిస్టులు వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేసి ఒకే సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించి, దేవుడు వరమిస్తే పూజారి కరుణించని చందంగా వ్యవహరించడంతో తొర్రూర్ లో హాట్ టాపిక్ గా మారింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పేరుకే మచ్చ తెచ్చే ఒకే సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టులు నిరుపేద దళిత బిసి వర్గాలకు చెందిన నిజమైన కలం కార్మికులను పక్కన పెట్టి పనిచేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి వార్తలను ఏ ఒక్కరోజు కూడా పత్రికల్లో కానీ చానల్లో కానీ ప్రచురించని వ్యక్తులు ఎలాంటి ప్రెస్ మీట్ లో కూడా హాజరుకాని వ్యక్తులు కూడా మేమే నిజమైన జర్నలిస్టులమంటూ పట్టణ కేంద్రంలో చలామణి అవుతూ మంత్రి వద్ద మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకుంటు ఎవరో రాసిన వార్తలను కాపీ కొట్టుకుంటూ వార్తలు రాసుకునే ఈ నాయకుల పట్ల మంత్రి ఎర్రబెల్లి ఓ కన్నేసి ఉంటే బాగుంటుందని వర్కింగ్ జర్నలిస్టులు విశ్వసిస్తున్నారు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే ఇలాంటి జర్నలిస్టుల పట్ల మంత్రి ఇకనైనా దృష్టిసరించి, గతంలో కూడా ఇళ్ల స్థలాలను సంపాదించుకొని అదే వ్యక్తులు మళ్లీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో రెండోసారి కూడా లబ్ధి పొందిన వ్యక్తుల జాబితాను మంత్రి ఎర్రబెల్లి పరిశీలించి వారి ఇళ్ల పట్టాలను రద్దుచేసి వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేయాలని భావిస్తున్నాం.

# మరోసారి మానవత్వం చాటుకున్న బి.ఎన్.రెడ్డి ట్రస్ట్

- నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ట్రస్ట్
- బాలునికి 20వేల ఆర్థిక సహాయం అందివేత
- బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం/యాచారం, శుభ తెలంగాణ** :బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలుస్తుందని ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి జంగయ్య చిన్న కుమారుడు పుట్టుకతో చెవిటి, మూగతనం ఉండడంతో చెవులు వినిపించేలా మాటలు మాట్లాడేలా గతంలో వైద్యుల సాయంతో తలలో వినికిడి యంత్రాన్ని అమర్చారు.అది ఇప్పుడు పనిచేయకపోవడంతో తల్లిదండ్రుల సంతోషం ఎక్కువ రోజులు నిలువలేకపోయింది ఎందుకంటే లక్షల ఖర్చు కాబట్టి యంత్రాన్ని తిరిగి కొనుగోలు చేయడానికి ఆయన ఇబ్బంది ఎదుర్కొంటున్న తరుణంలో సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ సంప్రదించగా బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి తక్షణం స్పందించి బాలుని తల్లిదండ్రులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బాలునికి ఎల్లవేళలా ట్రస్ట్ నుండి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.బాలుని కుటుంబ సభ్యులు శేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో అన్నా చెల్లెలు మృతి.



**ధర్మసాగర్ శుభ తెలంగాణ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురం రాంపూర్ నేషనల్ హైవే రోడ్డులో ప్రమాదం జరిగింది ముందు వెళ్తున్న లారీని వెనక నుండి బైక్ ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న అన్న చెల్లెలు అక్కడికక్కడే మృతి చెందారు మృతులు హసన్ పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన పూజిత రెడ్డి సుమిత్ రెడ్డి గా పోలీసులు గుర్తించారు ధర్మసాగర్ పోలీసులు మృతులకు పంచనామా చేసి మృతదేవాలను ఎంజీఎం మార్చురికి తరలించారు

# ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చిత్రపటానికి పాలాభిషేకం



**ఇబ్రహీంపట్నం , శుభ తెలంగాణ** :ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు చౌరస్తాలో ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి కొత్త అశోక్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు హాజరైనారు. ఇట్టి కారిక్రమం ఉద్దేశ్యం దేశంలో రైతులకు పంట మద్దతు ధర పెంచినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పాలాభిషేకం చేయడం జరిగింది. కానీ దేశములో 60 సంత్సరాలు కాంగ్రెస్ పార్టీ పరిపాలించి ఏ ఒక రోజు రైతులకు మద్దతు ధర ప్రకటించలేదు. ఆదేవిదంగా తెలంగాణ రాష్ట్ర అను రాష్ట్రంలో ఉన్న బిఆర్ యస్ ప్రభుత్వం 9 సంత్సరాలు పరిపాలించి ప్రభుత్వం ఏ రోజు కూడా మద్దతు ధర ప్రకటించలేదు. కానీ రైతు ప్రభుత్వము అని చెప్పుకుంటూ రైతులను మోసము చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో రైతుకు పసల్ భీమా అమలు చేయలేదు. కానీ దేశములో రైతు శుభిక్షణగా ఉండాలని రైతులకు అన్ని రకాలుగా సబ్సిడీలు,మద్దతు ధర ప్రకటిస్తున్న మోదీ ప్రభుత్వం.2014 కంటే ముందు వరి ధాన్యం ధర క్వింటాలు 1400 వందల రూపాయలు ఉంటే 2023 సంత్సరానికి ప్రభుత్వం 2023-2024 గాను 2,203 రూపాయలకు గాను అన్ని పంటల పైన 200 నుంచి 800 రూపాయల వరకు నరేంద్రమోదీ ప్రభుత్వం పెంచడం జరిగింది.కావున ఇట్టి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొట్టి రాములు మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వము రైతు ప్రభుత్వము చెప్పుకోవడానికి సిగ్గుచేటు ఎలక్షన్ మేనిఫెస్టోలో రైతు రుణమాఫీ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అన్నము రామచంద్ర అన్న రైతులు రోడ్డు మీదికి వస్తే ఆత్మహత్యలు చేసుకుంటే ఏ రోజు కూడా పట్టించుకోలేని ఈ ముఖ్యమంత్రి తెలంగాణ ధనమును తీసుకెళ్లి పక్కన ఉన్న రాష్ట్రాలకు రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఎక్స్గ్రేషియా ప్రకటిస్తా ఉన్నాడు తెలంగాణలో ఉన్న రైతులు కేసీఆర్ కంటికి కనబడరు వాళ్ళ ఆర్తనాదాలు వినబడవి అదేవిధంగా విద్యార్థి నిరుద్యోగ భృతి విద్యార్థులకు నోటిఫికేషన్ లేవు ఉద్యోగాలు లేవు నిరుపేదలకు డబల్ బెడ్ రూములు ఇవ్వలేదు.గడిచిన తొమ్మిది సంవత్సరాలలో రైతుని రాజుగా చేయాలనే ఉద్దేశంతో రైతుకు గిట్టుబాటు ధర రైతులకు దేశవ్యాప్తంగా సంవత్సరానికి 8000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది . ఎరువులనే సగం వరకు సబ్సిడీ ధర ఇవ్వడం జరుగుతుంది.కరోనా సమయంలో వ్యాక్సిన్ గాని రేషన్ గాని డబ్బులు గానీ ఇవ్వడం జరిగింది ప్రపంచ దేశాలు భారత నరేంద్ర మోడీ వైపు చూస్తుంటే నరేంద్ర మోడీని విమర్శించే నైతిక హక్కు ఈ బిఆర్ఎస్ నాయకులు గాని మంత్రులుగాని లేదు బిఆర్ఎస్ ప్రభుత్వం కులాలవారీగా విభజించి గొర్లిస్తం మేకలు గేదలు ఇస్తాం కులాల వారిగా భవనాలు కట్టిస్తాం అని ప్రగల్ బాలు మాని 2018 ఎలక్షన్లలో మీరు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పక్షంలో రేప్ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పవలసిన ఉన్నదని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటుకు కో కన్వీనర్ వై నారాయణ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ యాదగిరి రెడ్డి, రంగారెడ్డి జిల్లా గీతా సెల్ కన్వీనర్ లక్ష్మీపతి గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ అశోక్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ గౌడ్, రుద్ర శంకర్, ఆదిభట్ల మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు గణేష్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు వినయ్ కుమార్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, భూత అధ్యక్షులు నరసింహ, శ్రీనివాస్ గౌడ్, అచ్చమ్మ ,శోభ ,పద్మ, హరి ప్రసాద్ గౌడ్, శ్రీరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# చెరువుల అభివృద్ధి గురించి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదం...

బీఎస్పీ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ జక్క యాదగిరి...



**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** గత 11 సంవత్సరాల క్రింద అప్పటి కర్మన్ ఘాట్ డివిజన్లోని హస్తినాపురంలో ఉన్న, చాపల చెరువు ని కబ్జా చేసిన ఘనత సుధీర్ రెడ్డికె చెందుతుందని జక్క యాదగిరి అన్నారు. ఆ చేపల చెరువు కబ్జా చేయడం వల్ల, సాగర్ రింగ్ రోడ్డు బైరమల్గూడలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న నివాసాలన్నీ, వర్షాకాలంలో జలమయం అయ్యి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అయితే నిన్న హయత్ నగర్ లోని బాతుల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన ఊరురా చెరువుల పండుగ కార్యక్రమంలో, ఎల్బీనగర్ ఎమ్మెల్యే చెరువుల అభివృద్ధి గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. నిజంగా సుధీర్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఎల్బీనగర్ నియోజకవర్గం లోని ఉన్న చెరువుల సంఖ్యను, అవి ఎన్ని ఎకరాలలో విస్తీర్ణం అయి ఉన్నాయో, వాటి సరిహద్దులను గుర్తించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకి కబ్జా చేసిన వారి నుండి చెరువులను కాపాడాలని, అదేవిధంగా చెరువులకు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే, మళ్లీ చెరువులను కబ్జా చేయడానికి వీలుండదన్నారు. ఎల్బీనగర్ లోని 11 చెరువులను 45 కోట్లతో అభివృద్ధి చేసినట్లు మాట్లాడుతున్నారని, చెరువులను ఎట్లాంటి అభివృద్ధి చేయకున్న పర్లేదు గాని, చెరువులను కబ్జా చేయకుండా, చేయబడకుండా కాపాడితే చాలని విమర్శించారు. చెరువుల అభివృద్ధి గురించి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉంటే ఒక పెద్దపులి, మేకల రక్షణ గురించి మాట్లాడుతున్నట్టు, ఒక కొంగ చాపల రక్షణ గురించి మాట్లాడుతున్నట్టు, ఒక పిల్లి ఎలుకల రక్షణ గురించి మాట్లాడుతున్నట్టు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి కట్ల కుమార్,కె. అనిల్, ఎ.స్వామి, జి.శేఖర్, మహేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా సామాజిక కార్యకర్త కొల రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్ శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ సూరారం లో ఎర్ర టి ఎండలో గ్రామీణ ప్రాంత మహిళలు మామిడి పండ్లు అమ్మ దం చూసి చలించి గొడుగు లు ఇచ్చిన సామాజిక కార్యకర్త కోల రవిందర్ ముదిరాజ్.

# హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన హాస్పిటల్ ని ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**పల్నాడు జిల్లా చిలకలూరిపేట శుభ తెలంగాణ** :నరసరావుపేట పట్టణంలో వసంత్ ఇంటర్నేషనల్ డెంటల్ హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన హాస్పిటల్ ని ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరిముల్లా, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట పట్టణ 10వ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ, యూనిట్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు, ఐ టీడీపీ నాదెండ్ల మండలం అధ్యక్షులు అనిల్ పలువురు పాల్గొన్నారు.

# అన్నారము గ్రామంలో ప్రముఖ రాఫీడో సంస్థ డైరెక్టర్ పవన్ నూతన గృహప్రవేశమునకు విచ్చేసిన మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు.



**శుభ తెలంగాణ** :నరసరావుపేట నియోజకవర్గం, రొంపిచర్ల మండలం, అన్నారము గ్రామము నందు గుంటుపల్లి రామారావు కుమారుడు, రాఫీడో సంస్థ డైరెక్టర్ పవన్ నూతన గృహప్రవేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, నాదెండ్ల మండలం అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, చిలకలూరిపేట పట్టణ 10వ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రమణ పలువురు విచ్చేసారు.

# ఘనంగా ఊరురా చెరువు పండుగ.



**శుభ తెలంగాణ** :తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరురా చెరువు పండుగ కార్యక్రమానికి నిర్వహించారు డోర్నకల్ మండలం బొడ్రాయి తండా గ్రామంలోని స్థానిక సర్పంచ్ గమ్మిరాజు నాయక్ ఆధ్వర్యంలోని ఈ కార్యక్రమం జరిగింది మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి డీజే సప్పులతో ఆటల పాటలతో భారీ ర్యాలీతో ఘనంగా గుడి వద్ద పూజలు నిర్వహించి అనంతరం చెరువు వద్ద బతుకమ్మను నిమజ్జనం చేశారు అనంతరం భోజనం కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాస్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకన్న, వార్డ్ నంబర్లు, బాసు, గ్రామ పెద్దలు మహిళలు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన: డివిజన్ అధ్యక్షుడు చెన్నవోని శ్రీధర్ గౌడ్...

**ఎల్బీనగర్ శుభ తెలంగాణ :** హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ద్యాగల రాకేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్ శాలువతో సన్మానించి, గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి,చంద్రా రెడ్డి,ఇంద్రకరణ్ రెడ్డి, యాదగిరి,వధులాపురం జంగయ్య,శేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com